క్లుప్తంగా

అగ్ని ప్రమాదలను నివారించేలా చర్యలు

కురుమద్దాలి(పామర్రు): వేసవిలో తరచూ జరిగే అగ్ని ప్రమాదాలను నివారించేలా తగు చర్యలు తీసుకోవాలని అగ్నిమాపక అధికారి ఎన్.రాంబాబు పేర్కొన్నారు. మండల పరిధి కురుమద్దాలిలోని ఆక్వా కంపెనీలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాక్టరీలలో ప్రమాదం జరిగినప్పుడు వెంటనే సైరన్‌ను మోగించాలన్నారు.

యాదవ మహాసభకు తరలిన నేతలు

ముదినేపల్లి రూరల్: కైకలూరులో బుధవారం జరిగిన నియోజకవర్గస్థాయి యాదవ ఆత్మీయ సభకు మండలంలోని పలు గ్రామాల నుంచి యాదవులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. వైఎస్సార్ సీపీ తరఫున ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్, జిల్లాలోని పలువురు యాదవ ప్రముఖులు ఆత్మీయ సమావేశానికి హాజరయ్యారు. మండలంలోని పేరూరు, చినకామనపూడి, ముదినేపల్లి, చిగురుకోట, అల్లూరు, సింగరాయపాలెం, బొమ్మినంపాడు తదితర గ్రామాల నుంచి యాదవులు భారీగా తరలివెళ్లారు. పేరూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నేత, సొసైటీ అధ్యక్షుడు సోమా సత్యనారాయణ ఆధ్వర్యంలో యాదవులు కై కలూరు తరలివెళ్లారు.

40 మద్యం సీసాలు స్వాధీనం

కైకలూరు: గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో (సెబ్) సీఐ డి.సుధ హెచ్చరించారు. కలిదిండి గ్రామంలో బుధవారం తనిఖీలు నిర్వహించగా కూరెళ్ల భోగేశ్వరరావు అనే వ్యక్తి నుంచి 40 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. గ్రామాల్లో ఇటువంటి సంఘటనలు ప్రజల దృష్టికి వస్తే సెబ్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో సెబ్ ఎస్ఐ బి.రాజేంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

దళితుల సంక్షేమం సీఎం జగన్‌తోనే సాధ్యం



కైకలూరు: దళితుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం కల్పించారని ఏలూరు జిల్లా ఎస్సీ, ఎస్టీ మోనిటరింగ్ కమిటీ సభ్యుడు కూనవరపు సతీష్ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ ఆలపాడు పంచాయతీ శివారు సోమేశ్వరంలో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కైకలూరు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి కనిపిస్తోందన్నారు. ప్రతిఒక్కరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గుమ్మళ్లపాడు సర్పంచ్ కొయ్య గంగయ్య, కుమ్మరికుంట మధన్, పానెం కిరణ్, విల్సన్, బిరుదుగడ్డ లాజరు, కొట్టాడ సతీష్ , బేతాళ కోటయ్య, ఆంటోనీ, ఇమ్మానియేల్, మరియమ్మ, లలిత, సైమన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే కైలే అనిల్ ప్రచారం

మొవ్వ: మండలంలో గురువారం నుంచి పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారని వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు నిడుమోలు శివారు వీరాయిలంకలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి కోళ్లపాలెం, పెద్దారాయుడు తోట, రాచర్లపాలెం, కాజ గ్రామాల్లో ప్రచారాన్ని కొనసాగిస్తారని పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీని ఆదరించాలి



పమిడిముక్కల: మంటాడలో ఎన్నికల ప్రచారాన్ని బుధవారం ప్రారంభించారు. మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ కుమారుడు రామ్‌చరణ్, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ చెల్లెలు కత్తుల అనిత మంటాడలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్సార్ సీపీని ఆదరించాలని కోరారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు సింహాద్రి చంద్రశేఖర్, కైలే అనిల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, ఎంపీటీసీ సభ్యురాలు మేరుగ లక్ష్మి, గౌడ, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్లు శొంఠి వెంకటేశ్వరరావు, కంభపు రాంబాబు పాల్గొన్నారు.

కన్నుల పండువగా సీతారాముల కల్యాణం



గుడివాడలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని



కైకలూరు కుమ్మరివీధిలో శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే డీఎన్నార్ దంపతులు



కైకలూరు మండలం చటాకాయిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ దంపతులు



మోటూరులో సీతారాముల కల్యాణోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు



మోటూరులో సీతారాముల కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్న వేదపండితులు

గుడివాడరూరల్: మండలంలోని మోటూరు గ్రామంలో వేంచేసియున్న రెండో అపరభద్రాద్రిగా పేరుగాంచిన(గోదాపురం) శ్రీకోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమిని పురస్కరించుకుని సీతారాముల కల్యాణోత్సవాన్ని కన్నుల పండువగా బుధవారం నిర్వహించారు. వేదపండితులు తెల్లవారు జామునుంచే స్వామి కల్యాణోత్సవానికి సంబంధించిన పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి కల్యాణాన్ని మధ్యాహ్నం 12.24గంటలకు వంశపారపర్య ధర్మకర్తలు వైభవంగా నిర్వహించారు. భద్రాచలంలో స్వామివారి కల్యాణం ముగిసిన అనంతరం ఇక్కడ జరిగే తిరుకల్యాణాన్ని తిలకించేందుకు జిల్లాతో పాటు పరిసర జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. సుమారు ఆరు వేల మందికి అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ సీఐ కె.ఏసుబాబు ఆధ్వర్యంలో ఎస్ఐ లక్ష్మీనరసింహమూర్తి తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా రాత్రికి స్వామి, అమ్మవార్లను గరుడ వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు.

తోట్లవల్లూరులో..

తోట్లవల్లూరు: మండలంలో శ్రీరామనవమి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. వాడ వాడలా సీతారాముల కల్యాణాన్ని భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం, తూర్పు, పడమర యాదవ రామాలయాలు, తూర్పు, పడమర గౌడ రామాలయాలు, ఎస్సీవాడ రామాలయం, కాపుల రామాలయం, రజకపేట రామాలయం, రిక్షా స్టాండు వద్ద శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: సీతారాముల కల్యాణ మహోత్సవం పట్టణంలో బుధవారం కన్నుల పండువగా జరిగింది. స్థానిక బంటుమిల్లి రోడ్‌లోని కోదండ రామాలయం ఆధ్వర్యంలో జరిగిన కల్యాణోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై కల్యాణాన్ని వీక్షించారు. స్థానిక రాజేంద్రనగర్‌లోని టీటీడీ దేవస్థానం కల్యాణ మండపంలో స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. భారీ అన్నసమారాధన నిర్వహించారు. గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) స్థానిక వాసవీచౌక్ లోని కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో జరిగిన సీతారామ కల్యాణ మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు.



కోదండరామాలయంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ముదినేపల్లి రూరల్: మండల వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు బుధవారం వైభవంగా జరిగాయి. సింగరాయపాలెం బావాజీ మఠంలోని కోదండరామ స్వామి ఆలయంలో సీతారామ కల్యాణం..రమణీయంగా జరిగింది. తొలుత సీతారామ లక్ష్మణ సమేత ఉత్సవ విగ్రహాలను హనుమంతు వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో హాజరైన బంజారాలు 'భోగ్' ఉత్సవం నిర్వహించారు. బంజారాల నత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం కల్యాణ వేదికపై ఉత్సవ విగ్రహాలను ఉంచి ప్రధాన అర్చకుడు ఆసూరి రంగనాథాచార్యుల ఆధ్వర్యంలో మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ కల్యాణ నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి శింగనపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అన్నసమారాధన చేశారు.

కూచిపూడి(మొవ్వ): మొవ్వ మండలంలో బుధవారం శ్రీ రామ నవమి వేడుకలు సందడి వాతావరణంలో సాగాయి. సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని చూసేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఆలయలకు తరలివచ్చారు. మండల పరిధిలోని కూచిపూడి, పెదపూడి, మొవ్వ, కొండవరం, మూలపాలెం, కోసూరు, కాజ, పద్దారాయుడుతోట, చినముత్తేవి, పెదముత్తేవి, వేములమడ, మొవ్వ పాలెం తదితర గ్రామాల్లోని కల్యాణోత్సవాలను నిర్వహించారు.



తోట్లవల్లూరులో సీతారాముల కల్యాణం

పామర్రులో..

పామర్రు: పామర్రులోని ఉండ్రపూడి-పోలవరం అడ్డరోడ్డు వద్ద ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణం వైభవంగా చేశారు. జమీదగ్గుమిల్లిలో సీతారామాంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కాకర్ల రామస్వామి విమలకుమారి దంపతుల ఆధ్వర్యంలో కల్యాణం కమనీయంగా జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు సీతారామాంజనేయ దాసు, ఎస్ శ్రీనివాసరావు, ఆర్ అచ్యుతరావు, చెన్నారాయుడు, యునాని, చంద్రావతి, పుష్పావతి, ధనలక్ష్మి, సర్పంచ్ కె.చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు.

పెదపారుపూడిలో..

పెదపారుపూడి: మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామనవమిని పురస్కరించుకుని సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. పెదపారుపూడి రామాలయం వద్ద సీతారాముల ఐదు జంటలు పీటలుపై కూర్చుని స్వామి కల్యాణం జరిపించారు.

కైకలూరు: సీతారామచంద్రుల నామస్మరణతో రామాలయ ప్రాంతాలు బుధవారం మార్మోగాయి. అభిజిత్‌లగ్నంలో సీతారాముల కల్యాణాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వడపప్పు, పానకాలను ప్రసాదాలుగా అందించారు. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) దంపతులు ఆటపాక గ్రామంలో రెండు రామాలయాలు, కైకలూరు కుమ్మరి బజార్, కాపుల వీధి రామాలయాల్లో జరిగిన కల్యాణోత్సవాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ దంపతులు రెడ్డినగర్, ఆటపాక, చటాకాయి, భుజబలపట్నం, కొట్టాడ గ్రామాల్లో జరిగిన నవమి వేడుకలకు హాజరయ్యారు. సీతారాముల ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ దక్కాలని నాయకులు చెప్పారు. ఎంపీపీ అడవి కృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు పంజా రాంబాబు, ఎంపీటీసీ మంగినేని రామకృష్ణ, సాన శ్రీనివాసరావు, ఈతకోట్టు శ్రీనివాసరావు, పిచ్చికుల నాగరాజు, శింగంశెట్టి రాము, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు. కైకలూరు గోనేతోట ఎదుట ముఠావర్కర్ల కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. గండి వెంకట గణపతి, పద్మావతి దంపతులు కల్యాణాన్ని నిర్వహించారు. నిర్వాహకులు రెడ్డి శ్రీనివాసరావు, తమ్మిరెడ్డి తిరుమల రామకృష్ణ, గంటా సత్యనారాయణ, వరప్రసాద్, కాటమ్‌రాజు తదితరులు పాల్గొన్నారు. తాడినాడ శ్రీ సీతారామస్వామి ఆలయంలో కల్యాణం జరిగింది. ఆలయ ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

మండవల్లి: మండలంలోని రామాలయాల్లో సీతారామ కల్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండవల్లిలోని మెయిన్‌బజార్, వెలమపేట, రైల్వేగేట్ సమీపంలో, స్టేషన్‌రోడ్, సెంటర్‌లోని రామాలయాలు, భక్తాంజనేయస్వామి ఆలయాల్లో రాములోరి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. మెయిన్‌బజార్‌లోని కోదండరామాలయంలో కామేశ్వరశర్మ స్వామివారికి కల్యాణోత్సవం జరిపించారు. గుడివాడ చిట్టిబాబు, గుడివాడ వెంకయ్య, గుడివాడ మురళీకృష్ణ, సుబ్రహ్మణ్యేశ్వరరావు, పుల్లయ్య, రంగారావు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



కూచిపూడి ఆలయంలో స్వామి కల్యాణ మహోత్సవం



గుడివాడలో స్వామి కల్యాణం వీక్షిస్తున్న భక్తులు



పామర్రులోని ఉండ్రపూడి-పోలవరం అడ్డరోడ్డు వద్ద వీరాంజనేయస్వామి ఆలయంలో కల్యాణోత్సవం



మోటూరులో సీతారాముల కల్యాణోత్సవంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ

ఘనంగా సాయిబాబా చందనోత్సవం

పమిడిముక్కల: వీరంకిలాకులో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా సాయిబాబా వారికి చందనోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. సంతాన సాయిబాబా ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. సాయిబాబా వారిని అశ్వంపై ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు. మండలంలోని పలు రామాలయాల్లో సీతారాముల కల్యాణం నిర్వహించారు.

ఎమ్మెల్యే కొడాలి నాని ప్రచారానికి భారీ మద్దతు



పెద్ద సంఖ్యలో కార్యకర్తలతో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ టౌన్: గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఎన్నికల ప్రచారానికి కార్యకర్తలు, అభిమానులు పోటెత్తారు. బుధవారం స్థానిక 12వ వార్డు, నైజాంపేట, బైపాస్ రోడ్‌లలో ఎమ్మెల్యే ప్రచారం చేశారు. ప్రజలు గజమాలలతో కొడాలి నానికి స్వాగతం పలికారు. నైజాం పేటలో ముస్లిం సాంప్రదాయాలతో నానిని సత్కరించారు. ముస్లిం మహిళలు కొడాలి నానికి పూలుజల్లి ఆశీస్సులు అందించారు. పవిత్ర జెండా చెట్టు వద్ద మత గురువులు ఎమ్మెల్యే కొడాలి నానికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మైనార్టీలకు జరిగిన మేళ్లను ఎమ్మెల్యే కొడాలి నాని వ్యక్తిగతంగా చేసిన సహాయాలను ముస్లిం పెద్దలు గుర్తుచేసుకున్నారు. పలుచోట్ల ఎమ్మెల్యేకు ఆత్మీయ ఆతిథ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీ సోదరులు నివసించే ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ప్రచారంలో వారు చూపుతున్న ఆదరణ తనకెంతో ధైర్యాన్నిచ్చిందన్నారు. ప్రచారంలో వారు తన వెంట నడుస్తూ మీకు మేమున్నామంటూ బాసటగా నిలవడం తాను జీవితంలో మర్చిపోలేనన్నారు. ఎన్నికల్లో పేదలు జగన్ మోహన్‌రెడ్డి పక్షాన ఉంటారని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో మీరు వేసే ఓటు మీకు దశ, దిశ నిర్దేశించాలన్నారు. జగన్‌కు ఓటు వేస్తే ప్రస్తుతం అందుతున్న పథకాలే కాక మరిన్ని పథకాలతో పాటు అభివృద్ధిలో ముస్లిం మైనార్టీలకు ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. ప్రజలందరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, వార్డు ఇన్‌చార్జిలు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, వైఎస్సార్ సీపీ అనుబంధ సంస్థల అధ్యక్ష కార్యదర్శులు, పెద్ద సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కొడాలి నానికి ఆశీస్సులు అందజేస్తున్న ముస్లిం మహిళలు

నేడు హుండీ కానుకల లెక్కింపు

కైకలూరు: కొల్లేటికోట పెద్దింట్లమ్మ దేవస్థానంలో హుండీ కానుకల ద్వారా వచ్చిన ఆదాయాన్ని గురువారం ఉదయం 10 గంటలకు లెక్కించనున్నట్లు ఆలయ ఈఓ గోపాలరావు బుధవారం తెలిపారు. దేవదాయ శాఖ గుడివాడ తనిఖీ అధికారి పర్యవేక్షణలో పోలీస్, రెవెన్యూ శాఖల సమక్షంలో ఈ లెక్కింపు జరుగుతుందని పేర్కొన్నారు.

భక్తి భావనను అలవర్చుకోవాలి



పామర్రు: ప్రతి ఒక్కరూ భక్తి భావనను పెంపొందించుకుంటే సమాజం శాంతి యుతంగా ఉంటుందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. గ్రామంలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే బుధవారం పాల్గొన్నారు. ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘాల అభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘ నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.

రేపటి నుంచి నున్నలో పేరంటాలమ్మ తిరునాళ్ల

నున్న(విజయవాడరూరల్): స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ క్రోధి నామ సంవత్సరం చైత్ర శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారం నుంచి 23వ తేదీ వరకు నున్న గ్రామ పేరంటాలమ్మ తిరునాళ్ల మహోత్సవాలు జరుగునని నిర్వాహక కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. శుక్రవారం ఉదయం మాను పూజ, సాయంత్రం దేవతామూర్తులైన గోపిరెడ్డి -పార్వతమ్మ, చింతయ్య-వీరమ్మ, రామిరెడ్డి-నాగమ్మ పేరంటాళ్ల ఊరేగింపు జరుగుతుంది. 20, 21 తేదీల్లో కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, 22న అంకమ్మతల్లి జీవిత చరిత్ర ఆలపించడం, పోటు గొర్రె కార్యక్రమం జరుగును. 23న ధూపదీప నైవేద్యాలు, సాయంత్రం బోనాలు, 7 గంటలకు మేళతాళాలతో సిడిబండి ఊరేగింపు, 10 గంటలకు ఊయల కార్యక్రమం జరుగును. గ్రామ పేరంటాళ్లమ్మ తిరునాళ్లకు సంబంధించిన పూజా కార్యక్రమాల్లో గ్రామ ఆడపడుచులు పాల్గొనాలని కమిటీ విజ్ఞప్తి చేసింది.

మద్యం షాపు ఉద్యోగిపై దాడి

పెనమలూరు: గోసాల ప్రభుత్వ మద్యం షాపులో పని చేసే వ్యక్తిపై ఇద్దరు వ్యక్తులు దాడి చేయడంతో పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ టీవీవీ.రామారావు కథనం మేరకు గోసాల మద్యం షాపులో కంకిపాడుకు చెందిన చిలుకూరు సాయిగోపాల్ సేల్స్‌మెన్‌గా పని చేస్తున్నాడు. అయితే కంకిపాడుకు చెందిన ఎస్.నాగరాజు, ధర్మతేజ వచ్చి మద్యం అడిగారు. వారు అడిగిన మద్యం బ్రాండ్ లేకపోవడంతో ఆగ్రహంతో సాయిగోపాల్‌పై దాడి చేశారు. ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

సంక్షేమ సారథి జగన్‌ను ఆశీర్వదించండి

గుడ్‌మార్నింగ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే డీఎన్నార్

మండవల్లి: సంక్షేమ పథకాల సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. మండవల్లిలో 8, 9 వార్డులలో బుధవారం 7వ రోజు గుడ్‌మార్నింగ్ మండవల్లి కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ పేదలకు ఎలాటి ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా, నవరత్నాలతో పాటుగా పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి ఆర్థిక ప్రగతికి శ్రీకారం చుట్టిన సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ప్రతిఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. డీఎన్నార్‌కు ప్రజలు స్వాగతం పలుకుతూ పలుచోట్ల హారతులు పట్టారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరారావు, ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, సర్పంచ్ మెండా ఝాన్సీ, సురేష్, ఎంపీటీసీ గూడపాటి ఝాన్సీ, వైస్ ఎంపీపీ అగస్టీ ఆదివిష్ణు, నాయకులు మల్లికార్జునరావు, సొసైటీ అధ్యక్షుడు గుడివాడ బాబీ, మాజీ అధ్యక్షుడు బొమ్మనబోయిన గోకర్ణ, మాజీ ఎంపీపీ ముంగర గోపాలకృష్ణ, వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బేతపూడి యేసోబురాజు, బొబ్బిలి రత్తయ్య నాయుడు, మన్నెపల్లి ఆదాం, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బేబీసరోజిని, కోఆప్షన్ సభ్యుడు దత్తాడ డేవిడ్, ఎంపీటీసీలు పెరుమాళ్ల లక్ష్మీకాంతం, దారం రమేష్, పార్టీ నాయకులు ముంగర మల్లికార్జునరావు, గుడివాడ మురళీకృష్ణ, పుట్టి సత్యనారాయణ, పెరుమాళ్ల సత్యనారాయణ, శొంఠి కుమారస్వామి, జంగం రాందాసు, సర్పంచ్‌లు బుంగా రాణి, వల్లూరి శివరామకృష్ణ, ఎస్.థామస్, భోగేశ్వరరావు, బి.శేషగిరి పాల్గొన్నారు.



మండవల్లి గుడ్‌మార్నింగ్ కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే డీఎన్నార్

ఎమ్మెల్యే డీఎన్నార్ పరామర్శ

కైకలూరు: గుండె పోటుతో మరణించిన చేపల వ్యాపారి మహమ్మద్ అప్సర్(67) కుటుంబాన్ని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) బుధవారం పరామర్శించారు. స్థానిక ఇస్లాంపేట కేఎంసీ చేపల రవాణా కేంద్రం వద్ద అప్సర్ భౌతికకాయానికి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, రాష్ట్ర, జిల్లా వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ నాయకులు అబ్దుల్ హమీద్, షేక్ రఫీ, రౌఫ్, ఆసీఫ్‌పాషా, జిలానీ పాషా, అసాని ఖాన్, షాబుద్దీన్, మహమ్మద్ హబీబుల్లా, షేక్ సలీం, ఖరీముల్లా, మహ్మద్ రాజా పాల్గొన్నారు.